క్లుప్తంగా

రక్తదానంతో ప్రాణదానం


రక్తదానం చేస్తున్న యువకులు

కొడంగల్: రక్తదానంతో మరొకరికి ప్రాణదానమని పీఏసీఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తా, ఓం ట్రేడింగ్ కంపెనీ యజమాని ఆనంద్‌కుమార్ లాహోటీ పేర్కొన్నారు. జియో లైఫ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. యువకులు స్వచ్ఛందంగా ఈ శిబిరంలో పాల్గొని రక్తం ఇచ్చారు. యువకులు రక్తం ఇవ్వడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ప్రాణాలు కాపాడొచ్చని నిర్వాహకులు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిఠాయి రాజు, భీంరాజు, వినోద్‌కుమార్, నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు కృషి


పరిగి పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పరిగి: మాదిగా, మాదిగా ఉపకులాల హక్కుల కోసం పోరాడుతున్న మందకృష్ణ మాదిగకు అండగా ఉండి హక్కులను సాధించుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పరిగి పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాగుల పంపిణీ


విద్యార్థులకు బ్యాగులు అందిస్తున్న కృష్ణ నాయక్

దుద్యాల్: మండలంలో రోటిబండ పరిధిలోని గడ్డమీది తండా పాఠశాల విద్యార్థులకు అదే తండాకు చెందిన కృష్ణ నాయక్ ఆదివారం బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాల్లో చిన్నారులు పాఠశాలకు రావడానికి ఆసక్తి చూపిస్తున్నారని, వారిని ప్రోత్సహిస్తే రాణిస్తారన్నారు. పేద విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాధిక, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం

దుద్యాల్: ప్రభుత్వం అందిస్తున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అధికారులు ఆదివారం ప్రారంభించారు. మండలంలోని సంగాయిపల్లి గ్రామంలో నిర్వహించిన సభలో తహసీల్దార్ లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ వీరేశ్ బాబు, వ్యవసాయ అధికారులు హి మబిందు, లావణ్య, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో వాటర్ ప్లాంట్


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న పాపిరెడ్డి దంపతులు

శంకర్‌పల్లి: మున్సిపాలిటీ పరిధిలోని సింగాపూర్‌లో 10వ వార్డు కౌన్సిలర్ లావణ్య తన సొంత నిధులు రూ.5లక్షలతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. దీనిని గణతంత్ర దినోత్సవం సందర్భంగా తన అత్తమామలు బొడ్డు పాపిరెడ్డి, పద్మమ్మ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఈ వాటర్ ప్లాంట్ ద్వారా సింగాపూర్ వాసులకు ఉచితంగా శుద్ధమైన తాగునీరు(ఫిల్టర్) అందించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, ప్రవీణ్, శ్రీకాంత్‌రెడ్డి, దేవయ్య, మల్లేశం పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

మొయినాబాద్: మొయినాబాద్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండల పరిధిలోని టౌన్, పెద్దమంగళారం, అమీర్‌గూడ, శ్రీరాం నగర్, సురంగల్, చిలుకూరు, ఎన్కేపల్లి, హిమాయత్‌నగర్, ముర్తూజగూడలో సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి 5.30 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈలు హమునాయక్, శివరామకృష్ణ తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- నాలుగు స్కీంలకు 989 లబ్ధిదారులు
- ఒక్కో మండలానికి 2వేల వరకు ఇళ్లు
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి


బషీరాబాద్: కాశీంపూర్‌లో మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

బషీరాబాద్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల పంపిణీకి ఆదివారం శ్రీకారం చుట్టింది. గ్రామసభల ద్వారా ఎంపికైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరు పత్రాలను మొదట మండలంలోని ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుంది. ఇందులో భాగంగా బషీరాబాద్ మండలంలోని కాశీంపూర్ గ్రామంలో 4 సంక్షేమ పథకాల పంపిణీకి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. నాలుగు పథకాల కోసం గ్రామసభ ద్వారా 989 మంది ఎంపిక య్యారు. వీటిలో ఇందిరమ్మ ఇళ్లు 401, ఆత్మీయ భరోసా 31, రైతు భరోసాకు 455, రేషన్ కార్డులకు 102 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాపాలనలో సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రామ్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ విశ్వనాథ్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్‌మహరాజ్, చందర్‌నాయక్, నర్సిములు, క్రిష్ణ, సతీశ్, అనిల్‌కుమార్‌గౌడ్, తహసీల్దార్ వెంకటేశ్, ఎంపీడీఓ విజయ్‌కుమార్, ఏపీఎం పద్మరావు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పదు : ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట: కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట తప్పదని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. మండ పరిధిలోని దాతాపూర్ గ్రామంలో సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు.

బంట్వారంలో..

బంట్వారం: అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ కమలాకర్‌రెడ్డి అన్నారు. నాగవరంలో మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

ధారూరు: ధారూరు ఏఎంసీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి అవుసుపల్లి గ్రామంలో ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులై ఉండి ఎవరికైనా పథకాల లబ్ధి చేకూరలేదంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

మోమిన్‌పేట: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బాల్‌రెడ్డిగూడెంలో నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభించారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం: ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

దోమ: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శివారెడ్డిపల్లిలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను అందజేశారు.

తాండూరు రూరల్: పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ధిదా రులకు శనివారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రొసీడింగ్‌లు అందజేశారు. రేషన్‌కార్డులు83, ఇందిరమ్మ ఇళ్లు 450, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 107, రైతు భరోసా 570 లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణ రెడ్డిలు పాల్గొన్నారు.


బంట్వారం: నాగవరంలో మంజూరు పత్రాలు అందజేస్తున్న కమలాకర్‌రెడ్డి, తదితరుల



దోమ: శివారెడ్డిపల్లిలో ప్రొసీడింగ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

దౌల్తాబాద్: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ కలెక్టరు ఉమాహారతి పేర్కొన్నారు. నందారంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరుపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు గాయత్రి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఆర్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.


నందారంలో అర్హులకు మంజూరు పత్రాలు అందిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి

స్థలం కేటాయించాలని వినతి

బషీరాబాద్: అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అధికారులను వేడుకుంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓ రాజకీయ నాయకుడు గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు అంబేడ్కర్ విగ్రహాన్ని అందజేశారు. ఆ గ్రామంలో విగ్రహ స్థాపనకు స్థలం కేటాయించాలని గ్రామానికి చెందిన కొంత మంది దళిత నాయకులు పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనికి అధికారులు స్పందించలేదు. దీంతో బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామానికి చెందిన భీమ్ అనే వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని తన ఇంటిపై పెట్టుకుని తన అభిమానాన్ని చాటుకున్నాడు. వెంటనే అధికారులు స్పందించి అంబేడ్కర్ విగ్రహ స్థాపనకు స్థలం కేటాయించాలని, లేదంటే ఆందోళన చేపడుతామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు క్రిష్ణ హెచ్చరించారు.

అధికారులకు అవార్డుల ప్రదానం


కుల్కచర్ల: ఉత్తమ ఎంపీడీఓగా పురస్కారాన్ని అందుకుంటున్న కుల్కచర్ల ఎంపీడీఓ రామకృష్ణ


యాలాల: అవార్డు అందుకుంటున్న వీరానందం

కుల్కచర్ల: గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిధిలోని ఆయా మండలాల్లో పని చేస్తూ ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు పురస్కారాలను అందజేశారు. కుల్కచర్ల ఎంపీడీఓ రామకృష్ణ నాయక్‌కు జిల్లా ఉత్తమ ఎంపీడీఓగా, జిల్లా ఉత్తమ ప్రత్యేకాధికారిగా బండవెల్కిచర్ల బాలికల ఆశ్రమ పాఠశాల ప్రత్యేకాధికారి బాలవరలక్ష్మి ఎంపికయ్యారు. వసతిగృహాల్లో ముజాహిద్‌పూర్ ఎస్టీ హాస్టల్ వార్డెన్ గోవింద్‌ను ఉత్తమ వార్డెన్‌గా ఎంపిక చేశారు.

యాలాలలో..

యాలాల: ఉత్తమ హెచ్‌డబ్ల్యూఓగా మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహ వీరానందం అవార్డు అందుకున్నారు.

అక్రమ అరెస్టులు బాధాకరం


గాంగ్యనాయక్‌ను బైండోవర్ చేసిన పోలీసులు


కొడంగల్ రూరల్: పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా అధ్యక్షుడు గాంగ్యనాయక్

కుల్కచర్ల: అక్రమ అరెస్టులు బాధాకరమని సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా అధ్యక్షుడు గాంగ్యనాయక్ పేర్కొన్నారు. కోస్గి మండలంలో సీఎం పర్యటన నేపథ్యంలో ఆదివారం కుల్కచర్ల మండలానికి చెందిన గాంగ్యనాయక్‌ను పోలీసులు ముందస్తుగా బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తున్న తనను పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం ఎంటని ప్రశ్నించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల హక్కులను పరిరక్షించుకునేందుకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు.

కొడంగల్ రూరల్: సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గానికి వస్తున్న క్రమంలో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను అందించేందుకు సీఎం వచ్చారు. ఈ సందర్భంగా ముందస్తుగా కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, మాజీ సర్పంచు రమేష్‌బాబును అదుపులోకి తీసుకున్నారు.

కాంగ్రెస్‌పై విమర్శలు సరికాదు

పీసీసీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీశ్

మొయినాబాద్‌రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని పీసీసీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీశ్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని అజీజ్‌నగర్ చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మానయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరీ సతీశ్‌తో పాటు చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి భీమ్‌భరత్ పాల్గొని వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే బండి సంజయ్ విమర్శలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ అయితే అప్పట్లో విమర్శించింది బీజేపీనే అని అన్నారు.వేతనాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో దూసుకెళ్తుంటే ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారన్నారు. పది సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో చేసింది ఏమిలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఇకపై బీజేపీలు ఆరోపణలు చేయడం మానుకోవాలని, రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కొత్త జైపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మానయ్య, నాయకులు మహేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, దారెడ్డి కృష్ణారెడ్డి, భిక్షపతి, వెంకట్‌రెడ్డి, మాధవరెడ్డి, సత్యనారాయణ, భద్రప్ప, రాజేందర్‌రెడ్డి, రాజు, యాదయ్య, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల మండల కమిటీ ఎన్నిక

షాద్‌నగర్: ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఫరూఖ్‌నగర్ మండల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. ఈ సందర్భంగా పట్టణంలోని రెడ్డి సంఘం హాల్‌లో సంఘం డివిజన్ అధ్యక్షుడు పంది వెంకట్‌రాంరెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడిగా దొడ్డి రవీందర్, గౌరవాధ్యక్షుడిగా బా లునాయక్, సలహాదారుడిగా వహీద్‌గోరి, ఉ పాధ్యక్షులుగా మహిపాల్‌గౌడ్, ఎల్లోజి, సంతో ష్‌గౌడ్, పాముల బాల్‌రాజ్, ప్రధాన కార్యద ర్శిగా తుపాకుల రవికుమార్, సహాయ కార్యదర్శిగా సునీల్ రెడ్డి, ప్రవీణ్, రవికుమార్, శేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా అశోక్‌రెడ్డిలు ఎన్నికయ్యారు.

అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

ఎంపీ నిధులతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన


సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు


తాండూరు టౌన్: చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తాండూరు మున్సిపల్‌లో పలు అభివృద్ధి పనులకుగాను నిధులను మంజూరు చేయడం హర్షణీయమని మున్సిపల్ బీజేపీ కౌన్సిలర్ సాహు శ్రీలత పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని 24వ వార్డు సీసీఐ కాలనీలో రూ. 5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిధిలో అభివృద్ధి పనుల నిమిత్తం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రూ. 20 లక్షలు కేటాయించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలప్ప, లావణ్య, పట్టణాధ్యక్షుడు నాగారం మల్లేశం, భద్రేశ్వర్, రజినీకాంత్, గోపాల్, చంద్రకళ, నర్సిములు, మధుసూదన్ పాల్గొన్నారు.


తాండూరు టౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జెండా ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్


మోమిన్‌పేట: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ విజయలక్ష్మి


దోమ: మండల పరిషత్ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ మహేశ్‌బాబు


మర్పల్లి: వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న మార్కెట్ చైర్మన్ మహేందర్‌రెడ్డి


తాండూరు టౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎమ్మార్

జెండాకు వందనం

నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, గ్రామపంచాయతీల వద్ద ప్రత్యేకాధికారులు, యువజన సంఘాలు, రాజకీయపార్టీల కార్యాలయాలపై ఆయా సంఘాల నాయకులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. జెండాకు వందన సమర్పణ అనంతరం పలువురు నాయకులు, అధికారులు మాట్లాడారు. ప్రతిఒక్కరూ జాతీయభావం కలిగి ఉండాలన్నారు.


కొడంగల్ : తహసీల్దార్ కార్యాలయంలో..


పరిగి: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి


తాండూరు రూరల్: తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ తారాసింగ్


యాలాల పీఎస్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఎస్ఐ గిరి


కొడంగల్ రూరల్: పట్టణంలోని బాలికల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు


బషీరాబాద్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్


నవాబుపేట: మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద..


దుద్యాల్: జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు


ధారూరు: రెవెన్యూ కార్యాలయంపై జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సాజిదాబేగం